డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# విశిష్ట జాతకములు



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పుచ్చా శ్రీనివాసరావు

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | అనువాదకుని మనవి | 5 |
| | మొదటి ముద్రణకు ముందుమాట | 6 |
| | పరిచయం | 7 |
| 1. | శ్రీ కృష్ణ | 12 |
| 2. | శ్రీ గౌతమ బుద్ధుడు | 16 |
| 3. | అలెగ్జాండర్, ది గ్రేట్ | 21 |
| 4. | అగష్టస్ సీజర్ | 24 |
| 5. | శ్రీ ఆది శంకరాచార్యులు | 28 |
| 6. | జీసస్ క్రీస్ట్ | 33 |
| 7. | నీరో చక్రవర్తి | 37 |
| 8. | మహమ్మద్ ప్రవక్త | 41 |
| 9. | శ్రీ రామానుజాచార్య | 44 |
| 10. | ఒమర్ ఖయ్యామ్ | 47 |
| 11. | చెంఘీజ్‌ఖాన్ | 50 |
| 12. | స్వామి విద్యారణన | 53 |
| 13. | గురునానక్ | 57 |
| 14. | శ్రీ చైతన్యులు | 60 |
| 15. | అక్బర్ చక్రవర్తి | 63 |
| 16. | జాన్ మిల్టన్ | 66 |
| 17. | ఔరంగజేబు | 70 |
| 18. | శివాజీ చక్రవర్తి | 75 |
| 19. | హైదర్ ఆలీ | 81 |
| 20. | జానన్ వుల్ఫ్‌గాంగ్ వాన్ గోథే | 84 |
| 21. | టిప్పు సుల్తాన్ | 87 |
| 22. | మేరీ ఆంటోనియట్ | 90 |
| 23. | శ్రీ త్యాగరాజు | 93 |
| 24. | అబ్రహాం లింకన్ | 96 |
| 25. | లార్డ్ టెన్నిసన్ | 99 |
| 26. | కారల్‌మార్క్స్ | 101 |
| 27. | విక్టోరియా మహారాణి | 104 |
| 28. | శ్రీ రామకృష్ణ పరమహంస | 107 |
| 29. | బెంగుళూర్ సూర్యనారాయణరావు | 109 |
| 30. | బాల గంగాధర్ తిలక్ | 111 |
| 31. | జార్జి బెర్నాడ్‌షా | 114 |
| 32. | శ్రీ నరసింహభారతి | 116 |
| 33. | జగదీష్ చంద్రబోస్ | 118 |
| 34. | హెవలాక్ ఇల్లీస్ | 120 |
| 35. | రబీంద్రనాథ్ ఠాగూర్ | 123 |
| 36. | శ్రీ స్వామి వివేకానంద | 126 |
| 37. | సయాజీరావు, గీక్వార్ ఆఫ్ బరోడా | 130 |

38. హెన్రీ ఫోర్డ్ 134
39. సర్ అసుతోష్ ముఖర్జీ 137
40. హెర్బర్ట్ జార్జి వేల్స్ 140
41. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 144
42. చిత్తరంజన్‌దాస్ 147
43. అరబిందో ఘోష్ 149
44. పోప్ పియూస్ 12 152
45. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 154
46. శ్రీ రమణ మహర్షి 157
47. ఫ్రాంక్లిన్ డిలానో రూజ్‌వెల్ట్ 160
48. ఆధ్యాత్మికత మరియు అంధత్వానికి ఉదాహరణ 162
49. వినాయక్ దామోదర్ సావర్కర్ 165
50. బెనిటో ముస్సోలిని 167
51. హారి ఎస్. ట్రూమన్ 170
52. శ్రీ కృష్ణరాజ వడయార్ 4 172
53. రాజేంద్ర ప్రసాద్ 175
54. ఎమ్. ఎన్. తంత్రీ 178
55. హైదరాబాద్ నిజామ్ నవాబు 180
56. కస్తూరి శ్రీనివాసన్ 182
57. స్వామి శివానంద 185
58. ఆడాల్ఫ్ హిట్లర్ 188
59. జవహర్‌లాల్ నెహ్రూ 191
60. డ్విట్ ఐసన్‌హోవర్ 195
61. జనరల్ ఫ్రాంకో 198
62. రామకృష్ణ దాల్మియా 200
63. మెహర్‌బాబా 202
64. ఎడ్వర్డ్,డ్యూక్ ఆఫ్ విండ్సర్ 205
65. రాజయోగమునకు ఉదాహరణ 207
66. జార్జి 6 210
67. ధనయోగమునకు ఉదాహరణ 213
68. సుభాష్ చంద్రబోస్ 216
69. శుద్ధానంద భారతీ 219
70. శాస్త్రజ్ఞానమునకు ఉదాహరణ 221
71. మాధవరావు సదాశివరావు గోవాల్కర్ 225
72. నాథూరామ్ వినాయక్ గాడ్సే 228
73. దరిద్రజాతకమునకు ఉదాహరణ 230
74. రాజయోగమునకు ఉదాహరణ 232
75. మాజీరాజు ఫరూక్ 235
76. బెంగుళూర్ వెంకటరామన్ 238
జాతకము వరుస క్రమణిక
ఉదాహరణ జాతకములలో గ్రహస్థితులు 246

# అనువాదకుని మనవి

విశ్వవిఖ్యాత జ్యోతిష్కునిగా పేరుగాంచిన డా.బి.వి.రామన్‌గారు భారతీయ జ్యోతిష్య రంగానికి చేసిన సేవలు మహోన్నతమైనవి. వారిని ఒకవ్యక్తి అనడంకంటే ఒక సంస్థ అని చెప్పవచ్చును. జ్యోతిష్యునిగా, పత్రికా సంపాదకునిగా, గ్రంథకర్తగా, మానవతావాదిగా, భారతీయ జ్యోతిశ్శాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటిన వ్యక్తిగా వీరు చిరస్మరణీయులు. తమ పూర్వీకులనుండి వారసత్వంగా వచ్చిన జ్యోతిష్యమును ప్రజలకు అందుబాటులో ఉండాలనే కోరికతో అనేక గ్రంథాలను సులభమైన పద్ధతిలో సరళమైన భాషలో వెలువరించారు. అంతేకాక వారి పితామహులు స్థాపించిన 'అస్ట్రలాజికల్ మ్యాగజైన్' ద్వారా అనేక మంది జ్యోతిష్కులను వెలుగులోకి తెచ్చిన మార్గదర్శకుడు. వారిచే వ్రాయబడిన ఈ విశిష్ట జాతకములు(Notable Horoscopes) అనే గ్రంథము అపురూపమైనదని చెప్పవచ్చును. ప్రపంచ మానవాళిపై తమ ప్రభావ మును చూపించిన సుమారు 76 మంది వ్యక్తుల జాతకములను ఇందు చర్చించడం జరిగింది. ఇది ఒక్కరోజుతో అయ్యేపని కాదు. వారు ఈ గ్రంథపరిచయంలో దీనిని కూర్చడానికి ఎంత కష్టించింది తెలియచేస్తూ దీని వెనుక 4 దశాబ్దముల కష్టం ఉందని తెలియచేసారు. ఈ రచన మొదట1956లో విడుదలైంది. తరువాత కాలంలో కొన్ని జాతకములు తిరిగివ్రాయడం లేదా మార్పులు చేయడం జరిగిందని తెలియ చేసారు.

ఈ గ్రంథములోని అతిపురాతన జాతకము శ్రీకృష్ణ భగవానునిదికాగా చివరిది డా.బి.వి.రామన్‌గారిదే అవ్వడం గమనించవచ్చును. ప్రతిజాతకములోని విశిష్టతలు, యోగములు, ఇతర ముఖ్యాంశములను చర్చిస్తూ ఈ గ్రంథరచన సాగుతుంది. ఈ విశిష్ట జాతకములను నేను తెలుగులోని అనువదించడం నాకు కలిగిన భాగ్యంగా భావిస్తున్నాను. ఇంతకుముందు అనువాదములలాగే దీనిని ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఇది సాధారణ గ్రంథము అనడం కంటే రిఫరెన్స్ గ్రంథమని చెప్పవచ్చును.

ఈ రచనను అనువాదం చేసే అవకాశము నాకు ఇచ్చిన ఋషి పబ్లికేషన్స్ అధినేత శ్రీఆకుల పవన్‌కుమార్ మిక్కిలి అభినందనీయులు. వారికి నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

నా ఈ కృషికి కారకులైన గురువులకు నాహృదయపూర్వక వందనాలు తెలియ చేసుకుంటున్నాను. ఈ రచనలో కొన్ని చోట్ల అనువాదంలో సహకరించిన శ్రీఅయ్యగారి సూర్యనారాయణమూర్తిగారికి నా అభినందనలు తెలియచేస్తున్నాను.

11-11-2008

-పుచ్చా శ్రీనివాసరావు

**23-4-20, కాకరపర్తివారి వీధి, సత్యన్నారాయణపురం, విజయవాడ.11, సెల్-89777 654440**

## మొదటి ముద్రణకు ముందు మాట

కొద్ది సంవత్సరములనుండి ఈ నెల జాతకము (హారోస్కోప్ ఆఫ్ ది మంత్) అనే పేరుతో ప్రముఖుల జాతకములను విశ్లేషణ చేసే ఒక శీర్షిక అస్ట్రలాజికల్ మాగజైన్‌లో నడపడం జరిగింది. ఈ శీర్షిక విశేష జనాదరణ పొందింది. తరువాత కాలంలో కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ శీర్షికను ముగించడం జరిగింది.

గతమూడు నాలుగు సంవత్సరములనుండి ఈ జాతకములనన్నిటికి ఒక పుస్తక రూపంలో తీసుకురమ్మని అనేక మంది పాఠకులు అనేక మార్లు విజ్ఞప్తి చేయడంతో ఆ జాతకములలోని ఉన్నతమైన జ్యోతిష విషయాలను వెలికితీస్తూ ఈ రచనను చేయడం జరిగింది. వీటిలోని కొన్ని జాతకములు అస్ట్రలాజికల్ మాగజైన్‌లో చర్చించ డం జరిగింది. ఈ రచన విశిష్టత దృష్ట్యా ఆ జాతక వివరములను తిరిగి విచారణ చేయడం, తిరిగి వ్రాయడం జరిగింది.

ఇటీవల కాలంలో, భారతదేశంలోను మరియు ఇతర దేశాలలోను జ్యోతిశ్శాస్త్ర ముపై ఆసక్తి ఎక్కువ కావడంతో కొత్త కొత్త రచనల ఆవశ్యకత పెరగడంతో వాటిని అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్దుష్టమైన క్రమాన్ని అనుసరిస్తూ ఈ రచనను తీర్చి దిద్దడం జరిగింది.

ఒకఆసక్తికరమైన ప్రశ్న ఈ విశిష్ట జాతకములు అనే గ్రంథమును వెలువడడానికి హేతువవ్వడం, ఇందులోని వివరములు అందరికీ ఆసక్తిని కలిగిస్తే అది నా శ్రమకు తగిన గుర్తింపుగా భావించడమే కాకుండా, నా శ్రమ వృధాకాలేదని తలుస్తాను.

ఈనాడు మన మధ్యలో ఉన్న వ్యక్తుల జాతకములు ఇందులో చర్చించడానికి ముందుగా వారి అనుమతి తీసుకోవలసి ఉన్నా కొన్ని కారణాల వల్ల ఇది సాధ్యం కాకపోవడంతో వారిని మన్నించమని కోరుతూ, ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ప్రార్థిస్తూ, ఇది కేవలము శాస్త్రపరమైన విచారణ నిమిత్తము కోసం తీసుకోవడమైనదని తెలియచేస్తున్నాను.

బెంగుళూరు — బి.వి.రామన్

దుర్ముఖి, ఉగాది

12-4-1956.

# ముందుమాట

మేధావులమని చెప్పుకుంటున్న కొందరు విశ్వంతో మానవునికి సంబంధము కలదనే వారి నమ్మకాలను తిరస్కరించడం దురదృష్టకరమైన విషయం. ఈ కారణంగా స్వేచ్ఛాయుతమైన వేదికలపై "మానవులపై గ్రహముల ప్రభావము" గురించి చాలా అరుదుగా చర్చించబడుతోంది. శాస్త్రీయంగా ఋజువైన నమ్మకాలను కూడ ప్రశ్నించే పాశ్చాత్య శాస్త్రీయ భావాలు కలిగినవారు ఈ శాస్త్రమును సందేహాస్పదంగా చూస్తుండడంతో ఈ విమర్శలు ప్రధానంగా జ్యోతిష శాస్త్రజ్ఞులపైనే పడుతుండడం గమనించదగిన విషయము. ఈరోజు ఒకమాట చెప్పి రేపు మరొక విధంగా మాట్లాడడానికి లేదా మర్చిపోవడానికి జ్యోతిష్యులు రాజకీయనాయకులు కారు. పత్రికలు, రాజకీయ నాయకులు చేస్తున్న అత్యంత భయంకరమైన విమర్శలనుండి బయటపడి జ్యోతిష్య శాస్త్రంలోని పరిశోధనలు నిజమని నిరూపణ కావడానికి కొంత సమయం పడుతుంది. 35సంవత్సరముల క్రితం న్యూటన్ '**ప్రిన్సిపియా**'ను విశ్వవిద్యాలయములలో బోధించేవారు. మెండల్ తన సిద్ధాంతమును 1865లో వెలువరించినా, 1884లో చనిపోయేనాటికి వారి సిద్ధాంతమునకు సరియైన గుర్తింపు రాకపోవడంతో చాలా నిరాశకు లోనవ్వడం జరిగింది. ఈ కారణంచేత జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతములు, సాధారణంగా ఒప్పుకున్నవి సైతం, ఒక్కొక్కసారి విమర్శకుల ఆక్షేపణకు గురికావడంలో ఆశ్చర్యపోనక్కరలేదు.

మహర్షులచే అభివృద్ధి పరచబడిన జ్యోతిశ్శాస్త్రము, గ్రహములకు నక్షత్రములకు మధ్యగల ఖచ్చితమైన సంబంధాన్ని గురించి విచారణ చేస్తుంది. ఇందులోని నిజాలు పాశ్చాత్యులు తెలియచేసిన విధంగా కాక అతీంద్రియ జ్ఞానముతో తెలుసుకొనవలసి ఉంటుంది. శాస్త్రములకే శాస్త్రముగా జ్యోతిశ్శాస్త్రము మానవుని భవిష్యత్తును గురించి చక్కని జ్ఞానమును కలిగిస్తుంది. డాక్టర్.కాస్టిగ్లిని (Dr. Castiglini's Adventures of the mind) వ్రాసిన మనస్సు చేసే సాహసములు అనే గ్రంథంలో "నక్షత్రములలోని మూలాధారద్రవ్యం వెలువరించే కాంతి, స్ఫటికం ద్వారా ప్రసరించబడతాయనే సిద్ధాంతమునకు,సౌరకళంకాలు కనిపించే సమయంలో ఏర్పడే అసాధారణ చారిత్రాత్మిక సంఘటనలకు, స్వబోద మరియు ఫ్లైస్ ప్రచురించిన సప్తవర్షముల సూత్రములు (Swaboda and Fliess on the laws of septennial periods) మానవుడు విశ్వమునకు సంబంధించిన విషయాలపై విస్త ృతమైన పునాది కలిగి ఉండడం వలన ఇంద్రియ జ్ఞానముతో నక్షత్రముల చర్యలను తక్షణమే గ్రహించగలిగిన సహజ జ్ఞానము ప్రాథమిక విశ్వసూత్రములనుసైతం మరిచిపోయేట్టు చేస్తున్నాయి.

ఎవరూ జ్యోతిశ్శాస్త్రం మూఢనమ్మకమని తిరస్కరించలేరు. నిజానికి, విజ్ఞాన శాస్త్ర చరిత్రలో జ్యోతిశాస్త్రము మూఢనమ్మకమని దానిని తిరస్కరించలేము. భవిష్యత్తులో ఏర్పడబోయే సంఘటనలు, ముందుగా ఊహించడం అసాధ్యమని అనిపించినా జ్యోతిశ్శాస్త్రము జరుగబోవు సంఘటనల గురించి ముందుజ్ఞానాన్ని కలిగిస్తుంది. శాస్త్రముగా జ్యోతిష్యమునకు ఒక స్థానము కల్పించవలసిన అవసరం ఉంది. జ్యోతిష్యము అనేది ఖగోళము యొక్క శాస్త్రీయ చిత్రపటము అనగా ఒకరు పుట్టిన సమయము మరియు ప్రాంతం ఆధారంగా వివిధ గ్రహములు స్థితిగతులను తెలుసుకోవడమే. ఈ విషయంలో నా "***మానవ జీవితంపై గ్రహముల ప్రభావము*** Planetary Influences on Human Affairs" అనే రచనను పరిశీలించమని పాఠకులను కోరుతున్నాను.

మహర్షుల అభిప్రాయము అనుసరించి జాతకము మన పూర్వకర్మల ఆధారంగా ఈ జన్మలో ఏం జరుగబోయేది తెలియచేస్తూ గ్రహముల నైసర్గిక ప్రభావముచే అవి ఏ విధంగా ఏ

సమయంలో ఫలితములు కలుగచేసేది తెలియచేసే సాధనం. ఈ జాతకము తెలియచేసే ఫలితములు అనుకూలము కానప్పుడు తగు నివారణ చర్యలు ఆచరించడం ద్వారా వాటిని నియంత్రించే విధానాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుంది.

జ్యోతిశ్శాస్త్రము అభ్యసించేప్పుడు రెండు విషయాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. అవి సిద్ధాంతము మరియు ఆచరణ. ప్రామాణిక గ్రంథముల ఆధారంగా జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతములను అభ్యసించాలి. జాతకమును పరిశీలించేప్పుడు కొన్ని అనుమానములు లేదా సందేహాలు వస్తాయి. వీటిని సమర్ధిస్తూ తగిన హేతువులు లభించినపుడు ఈ అభ్యంతరములు నిలబడతాయి. ఉదాహరణకు ఒక జాతకంలో ఆయుర్దాయ విషయమై అనుమానము / సందేహము వచ్చింది అనుకుంటే–దీనిని సమర్ధిస్తూ జాతకములో యోగములు కనిపించాలి. కొన్నిసార్లు ఈ అనుమానాలు లేదా సందేహాలు ఆమోదయోగ్యం కాకపోయినా నిజమని నిరూపణమవుతాయి. జ్యోతిశ్శాస్త్రము లో ఈ అనుమానాలు అనేవి ప్రామాణికము మరియు వాస్తవములు. ఈ అనుమానములు యొక్క స్థితిగతులను పరిశీలించడమంటే వీలయినన్ని పద్ధతులలో ఈ నిజాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించే పరిశోధనే అవుతుంది. స్పష్టంగాచెప్పాలంటే ఇది అసాధ్యమైనా, జాతక ఫలితము లనేవి స్థిరమైన పరిమితులకులోబడి తార్కికంగా చేసే పరిశీలనని చెప్పవచ్చును. ఇటువంటి సందర్భంలో అతీంద్రియ జ్ఞానము లేదా విచారణశక్తి యొక్క ప్రాముఖ్యత అనేది ఫలితజ్యోతిషంలో ప్రవేశిస్తుంది.ఫలితవిచారణ అనేది మొదటగా జాతకములో ఉన్న వివిధ యోగములను గురించిన విచారణగాను, రెండవది జరిగిన సంఘటనల సాక్ష్యాలఆధారంగా మరొకసంఘటనకు సంబంధించి వివరణలు తెలియచేయుట అని చెప్పవచ్చును. దీనినిబట్టి జాతకవిచారణ చేయడ మనేది అనేది పిల్లలాటకాదని చెప్పవచ్చును. ప్రఖ్యాత జ్యోతిశ్శాస్త్రవేత్తయైన సత్యాచార్యుడు దైవజ్ఞుని లక్షణాలను తెలియచేస్తూ అతడు అనేక శాస్త్రములలో నైపుణ్యము కలిగి జాతకములో శుభాశుభములను తెలుసుకోగలిగి ఉండాలి. దీనిని సృజనాత్మకత, సందేహనివృత్తి చేసే సామర్ధ్య ముతోపాటు అతీంద్రియ జ్ఞానముతో జాతకమును విచారణ చేయగలిగి ఉండాలి. ఇక విచారణ విషయమై పరిశీలిస్తే, జ్యోతిశ్శాస్త్రములోని వివిధ విభాగములు వాటి వాటికి ప్రత్యేకమైన విచారణా విధానము ఉంటుంది. ప్రాచీన మహర్షుల ఆలోచనా శైలి పురాతన, మధ్యకాల, ఆధునిక కాలములకు అన్వయించబడుతూ, రాజకీయ ఆర్థిక సాంఘికపరిస్థితుల ఆధారంగా చిన్ని చిన్ని మార్పులతో ఈ విచారణ చేయడానికి అవకాశాన్ని కలిగిస్తుంది.

ఈ పరిచయముతో సంతృప్తి పొందిన పాఠకులు పై విషయములను దృష్టిలో పెట్టుకుని ఈ గ్రంథములో పరిచయం చేసిన 76 జాతకములకు సంబంధించిన విశ్లేషణను పరిశీలించవలసి ఉంటుంది. అయితే కొందరు ఆయా జాతకములలో నేను ఇచ్చిన వివరణలతో సంతృప్తి చెందక పోవచ్చును. అంటే నా విచారణశైలి తప్పు అని భావించనక్కరలేదు. ఆయా జాతకుల జీవితచరిత్రను ఆధారంగా వారి జాతకములలో గ్రహములు ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో నిర్ణయిస్తూ జాతకమును నిర్మించి, వారి జీవితములలో వివిధ సంఘటనలకు గ్రహములు ఏ విధంగా కారకత్వం వహిస్తాయో జ్యోతిష విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కూర్చడం జరిగింది. ఇక్కడ '**నోటబుల్**'(విశిష్ట) అనే పదం కేవలం ఆ వ్యక్తులకే కాకుండా వారి జాతకములలోని ప్రత్యేకతల దృష్ట్యా అంటే అరుదైన గ్రహయోగములతో పాటు రాజయోగములు, పరివ్రాజయోగ ములు, ధనయోగములతో పాటు వారి వ్యక్తిత్వము, నిస్వార్ధత వంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈపేరు సార్ధకమైనదని భావించి ఉపయోగించడం జరిగింది. ఎటువంటి వివాదము లకు తావులేకుండా సాధారణ జ్యోతిష సూత్రములను సులువుగా గుర్తించే విధానము తెలియచేస్తూ మరింత లోతుగా విచారణ చేయడానికి వీలుగా విచారణ చేయడం జరిగింది.

ఇందు విచారణకు తీసుకున్న జాతకములలో రాజకీయనాయకులు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు, యోగులు, తాత్వికులు, శాస్త్రజ్ఞులు, ప్రజానాయకులతో పాటు ఉద్రేకస్వభావుల జాతకములను విచారణ చేయడంతో జ్యోతిష్యం అభ్యసించే విద్యార్ధులకు "ఫలితవిచారణ జ్ఞానమును" పెంచుకునే అరుదైన అవకాశము కలిగిస్తుంది. జ్యోతిశ్శాస్త్ర సమాచారము బహుముఖమైనది కావడంతో దానిని ఇక్కడ ఉపయోగించడంలో అనేక అడ్డంకులు ఏర్పడు తున్నాయి. ఈ కారణముచే ఈ రచనను పాఠ్య గ్రంథమని చెప్పలేను. 4 దశాబ్దములుగా నేను సంకలనము చేసిన స్పష్టమైన సమాచారము పండితులు, ఔత్సాహికులు, సాధారణ పాఠకుల అందరిని ఉద్దేశించినది కావడంతో విశేషమైన జ్యోతిశ్శాస్త్ర నిజాలను సులువుగా గ్రహించే విధంగా కూర్చడం జరిగింది.

ఈ జాతకములను కాలానుక్రమంగా ఉండే విధంగా కూర్చడం జరిగింది. వీటిలో అత్యంత ప్రాచీనమైన జాతకము శ్రీకృష్ణునిది మొదటగా విచారణచేసి ఆ తరువాత కాలానుక్రమణతను ఖచ్చితంగా పాటిస్తూ జాతకములను కూర్చడంజరిగింది. ఈవిచారణలో రెండు రకముల జాతకము లను గుర్తించవచ్చును. అవి ఊహాత్మకమైనవి మరియు ప్రామాణికమైనవి. ఇందులో మొదటివి శ్రీకృష్ణ, బుద్ధ, శంకర, క్రీస్తులవి. వీరి జననతేదీలను కూర్చడంలో ఖగోళ శాస్త్ర వివరములతోపాటు చారిత్రక, పౌరాణిక వివరాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

ఇక గమనించవలసిన మరొక ముఖ్యవిషయం శ్రీకృష్ణ, బుద్ధ, శంకరుల వంటి మహనీయు లను గురించి విచారణ చేసే సందర్భంలో భారత చరిత్రకారులు పురాణాదుల ఇతిహాసముల వంటి ముఖ్యమైన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోకుండా పాశ్చాత్య మేధావుల అడుగుజాడ లలో నడుస్తుండడం జరుగుతోంది. ఈనాటికి కొందరు మేధావుల ఉద్దేశ్యంలో హిందువులు తమ శాస్త్రములను, కళలను, సాహిత్య, తత్వశాస్త్రములను గ్రీకులనుండి గ్రహించారని, అందువల్ల హిందూ శాస్త్రములు క్రీస్తుపూర్వం 2000 కంటే పురాతనమైనవి కావని వారికి వారే నిర్ణయించడం జరిగింది. కొందరు ఆధునిక ఖగోళశాస్త్రవేత్తలు సైతం సరియైన అవగాహన లేకుండా హిందువులు ఖగోళశాస్త్రమును గ్రీకులనుండి నేర్చుకున్నారని అంటారు. అజ్ఞానులైన ఈ ఖగోళశాస్త్ర మేధావులు స్వర్గంలోని పవిత్ర పర్వతముల మధ్య సూర్యుడు రక్త వర్ణంతో వేలాడుతున్న అధికోష్ణము కలిగిన ఇనుపగోళమని భావిస్తారు. మనము వీరి అజ్ఞానాన్ని మన్నించవచ్చుకాని, వక్రబుద్ధి కలిగిన ఈ మేధావులపై సానుభూతి చూపకూడదు.

కొందరు చరిత్రకారులు భారతీయుల ప్రాచీనతను అంగీకరించక వేదవ్యాసుని పురాణ ములు క్రీస్తుశకం 10 లేదా 11వశతాబ్దము నాటివని నిర్ణయించారు. రెవరెండ్ మార్షమన్ (Rev.Marshman) రామాయణంలో ఒక శ్లోకాన్ని తీసుకుని ( రామోభీమపరాక్రమః) అందులో భీమ అనే పదము మహాభారతంలో పాండవ మధ్యముని పేరు కాబట్టి రామాయణం కంటే మహాభారతం ప్రాచీనమైనదని మార్షమన్ నిర్ణయించాడు. కల్నల్ టాడ్ (Col.Todd) అనే మహానుభావుడు శ్రీకృష్ణుడు మరియు యాదవులు హెర్క్యులిస్ వారసులని, అత్రి అటిరియస్ అని గ్రీకుల పాత్రలతో పోల్చాడు. మరికొందరు రోమ్యులస్ శ్రీరాముడని తేల్చారు. వారు మహాభారతంలోని పాండవులు తమ విద్యలు మాసిడోనియా రాజైన అలెగ్జాండర్ వద్దనుండి నేర్చుకున్నారని ఇలాంటి అవాకులు చెవాకులతో భారతీయ ప్రాచీనత్వాన్ని భ్రష్టుపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అలెగ్జాండర్ దండయాత్రకు పూర్వం భారతదేశచరిత్ర అయోమయమని, ప్రాచీనులవన్నీ పుక్కిటి పురాణలన్ని చులకన చేయబోయినా ఈ దేశానికి వేల సంవత్సరాలనుండి అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న ఖచ్చితంగా గుర్తుపట్టగలిగిన, సందిగ్ధలకు తావేలేని, నిజాయితీ గల ఏ చరిత్రకారుడు

కాదనలేని సుదీర్ఘ చరిత్ర ఉంది. హిందువుల విస్తృతమైన జ్ఞానమును గ్రహించలేని యూరోపియన్ మేధావులు వారి అడుగుజాడలలో నడిచే కుహనా భారతీయ మేధావులు భారతీయుల ప్రాచీనత్వాన్ని అంగీకరించలేక వివిధ భాష్యాలు చెప్పుకొస్తున్నారు. సంస్కృత భాషలో ఉన్న పురాణాదులు మరియు సాహిత్యాదులలో చెప్పబడిన విషయములను గ్రహించలేక అవి పుక్కిటి పురాణాలుగా మూఢత్వంగా పరిగణిస్తున్నారు. ఇదంతా బ్రిటిష్‌వారి కాలంలో జరిగినది.

రాజకీయంగా స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఈ పరిస్థితులలో మార్పురాలేదు. బ్రిటిష్‌వారి పాలనానంతరం పురాణాది సాహిత్యముపై సరియైన అవగాహన పెంచుకోక పోవడం గమనించవచ్చును. ఖచ్చితమైన ఆధారాలు ఉన్నప్పటికి మన చరిత్ర పరిశోధకులు తప్పుడు మార్గంలోనే ప్రవరిస్తూ, తోటివారిలో చులకనవుతామన్న ఉద్దేశంలో ఆధారాలు కనిపిస్తున్నప్పటికి శ్రీకృష్ణుడు మరియు మహాభారత కాలవిషయమై వారు క్రీ.పూ. 15వ శతాబ్దివారని నిర్ణయించడం జరిగింది. ఈ గ్రంథములో మహాభారత, శ్రీమద్భాగవతాది పురాణాల ఆధారంగా శ్రీకృష్ణుని జననకాలమును నిర్ణయించడం జరిగింది. (జాతకము 1). కృష్ణుడు చారిత్రక పురుషుడు కాడని నిరూపించడానికి విశ్వప్రయత్నం చేసి, ఒకవేయి అటువంటి వ్యక్తి ఉన్న పక్షంలో క్రీ.పూ. 11వ శతాబ్దివాడని తెలియచేయడం జరిగింది. కలియుగప్రారంభం నుండి క్రీస్తుశకము వరకు భారతదేశంలో వివిధ రాజ్యములను పాలించిన వివిధ రాజవంశములను గురించి భవిష్య పురాణము వంటి ఇతర పురాణములలో వివరంగా పేర్కొనడం ఆశ్చర్యము కలిగించే విషయము. ఇటువంటి సమగ్రమైన వివరములు ఉన్నప్పటిని వాటిని పట్టించుకోకపోవడం మన మేధావుల గొప్పతనం. శ్రీకృష్ణ, బుద్ధ, శంకరులవంటి వారి జాతకములు ఊహతో కూడుకున్నవైనప్పటికి, వాటిని ఏఏ ఆధారములతో కూర్చినది ఆయా జాతకములందు 'ఫుట్ నోట్స్'లో వివరించడం జరిగింది.

ఇక ఖచ్చితమైన జాతకములకు సంబంధించిన వివరములు నమ్మదగిన ఆధారాలను అనుసరించి తీసుకోవడమైనది. కొన్ని తేదీల విషయంలో అవి సంవత్ లేదా శకమని, గ్రెగొరియన్ (నూతన పద్ధతి) మరియు జూలియన్(పాత పద్ధతి)అనేవి కొంచెం చిక్కుగా కనిపించినా, కాలానుక్రమణికపై సాధికారత కలిగిన మిత్రుల సహాయసహకారములను తీసుకోవడం జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో వేరు వేరు పంచాంగాలు, కేలండర్లు ఉండడంతో వాటినన్నిటిని సరిచేసి సరియైన ఇంగ్లీషు తేదీలలోకి మార్చి ఇవ్వడం జరిగింది. ఇందలి జాతకములకు సంబంధించిన వివరములు 1930 సం.నుండి సేకరించడం జరిగింది. కొన్ని జాతకముల వివరములు చరిత్రకారులు, రచయితలు, మిత్రులనుండి తీసుకోవడం జరిగినా వాటిలో అనేక పాఠాంతరాలు ఉండడంతో వాటిలో ప్రామాణికమైన వాటిని తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు ఔరంగజేబు జాతకము విషయమై సుమారు అరడజనుదాకా పాఠాంతరములు లభించడం జరిగినా, వాటిలో చివరికి వారణాసి వాస్తవ్యులు మిస్టర్. శ్రీకాంతశాస్త్రి ఇచ్చిన వివరములు నమ్మదగినదని భావించి స్వీకరించడం జరిగింది. ఈ విధంగా ప్రామాణికమైన వివరాలను సంపాదించడం జరిగింది.నేను సంపాదించిన వివరాల నిర్దుష్టత్వాన్ని నిర్ణయించే హక్కు పాఠకులకే వదలివేస్తున్నాను. ఇక ఆధునిక జాతకముల విషయంలో ఎటువంటి అపోహలకు తావులేకుండా నిర్దుష్టమైన వివరాలను తీసుకోవడం జరిగింది. ప్రత్యేకించి పురాతన మరియు ఆధునిక యూరోపియన్, అమెరికన్ జాతకములకు సంబంధించిన వివరములను *అమెరికన్ ఎస్ట్రాలజీ, మోడరన్ ఎస్ట్రాలజీ అండ్ కమింగ్ ఈవెంట్స్* వంటి వాటిపై ఆధార పడడంతో వారికి ఎంతో ఋణపడివున్నాను. వివిధ జాతకముల విషయంలో నాకు సహాయం చేసినవారి వివరములు ఆయా జాతకముల వద్దనే తెలియచేయడం జరిగింది. ఈ గ్రంథములలో

విచారణ చేసిన జాతకములు పరిశోధనాసక్తి కలిగిన జ్యోతిష విద్యార్థులకు ఉపకరించిన అది నాకు సంతృప్తిని కలిగిస్తుందని తెలియచేస్తున్నాను.

ఈ గ్రంథమును కూర్చడంలో ఒక ప్రత్యేకమైన క్రమ పద్ధతిని పాటించడం జరిగింది. మొదటగా, జననవివరములు ఇంగ్లీష్ పద్ధతిలో ఇవ్వడం జరిగింది. గ్రహస్థితులన్ని నిరయన పద్ధతిలో అంటే స్థిరరాశి పద్ధతిలో ఇవ్వడం జరిగింది. సాయన చక్రము పరిశీలించేవారిని ఉద్దేశించి ప్రతి జాతకమునందు అయనాంశను ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను నేను తీసుకున్న అయనాంశ శూన్య సంవత్సరము క్రీ.397. అయనాంశ దగ్గర (+) గుర్తు ఉంటే నిరయన గ్రహస్థితులనుండి ఈవిలువను తీసివేయాలి. ఏగుర్తు లేనపుడు స్ఫుటభాగలకు అయ నాంశను కలిపిన సాయనగ్రహ స్థితులు వస్తాయి. ఇక దక్షిణభారత పద్ధతిలో అందరికి సుపరిచిత మైనరాశి నవాంశలను తరువాత జననకాల దశాశేషమును ఇవ్వడం జరిగింది. రెండు మూడు జాతకములు మినహా మిగిలిన జాతకములలో '**ప్రత్యేకలక్షణములు**' అనే శీర్షికతో ఆ జాతకమునందలి యోగములు, ఏ కారణంచేత ప్రఖ్యాతి చెందింది వివరించడం జరిగింది. '**ముఖ్యమైన ఘట్టములు**' అనే శీర్షికలో ఆయా జాతకములలో మహాదశాంతర్దశలు ఏ విధంగా ప్రభావితం చేసింది వివరిస్తూ వివిధ సంఘటనలను విచారణ చేయడం జరిగింది. '**గమనించ దగిన విశేషములు**' అనే శీర్షికలో జాతకము మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటూ క్లుప్తంగా అందులోని ముఖ్యమైన విషయాలను తెలియచేస్తూ వారి జీవితంలోని గొప్పతనాన్ని చర్చించడం జరిగింది. ఈ రచన మేధావులైన పాఠకులచేతిలో ఆమోదాన్ని పొందుతుందనే ఆశిస్తున్నాను.

విమర్శలు మరియు బాగా వివేచించి చూసే పాఠకులకు చేరడానికి ముందు ఈ గ్రంథము కూర్చడంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గురించి నేను ఎరుకలో ఉన్నాను. ఇందు నేను పూర్తిగా విజయం సాధించాననుకోవడం లేదు. వారికి తెలిసిన దానికంటే నాకు తెలిసింది కొంచెమే. అసలు ప్రయత్నించకుండా ఉండడం కంటే ఇటువంటి ప్రయత్నం చేయడంవల్ల అనగా ఇటు వంటి గ్రంథము ప్రచురించడంచేత జ్యోతిశాస్త్రంపై విమర్శనాత్మకమైన జ్ఞానము కలుగుతుందని భావిస్తున్నాను.

నా పరిచయమును ముగించేముందు ఈ గ్రంథములోని అనేక పురాతన జాతకములు కూర్చడంలో మరియు ఒక జాతకము అనేక మార్లు గణించడంలో నాకు సహకరించిన డబ్లిన్‌కు చెందిన మిస్టర్.కైరల్ ఫాగన్‌కు నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

బెంగుళూర్ బి.వి.రామన్
12-4-1956.

# 1 - శ్రీ కృష్ణ పరమాత్ముడు

**జనన వివరములుః**–*19 జూలై 3228 బి.సి.,సుమారు అర్ధరాత్రి సమయం, $27^0$ఉ25', $77^0$తూ41'.

**గ్రహ స్థితులు**–రవి $139^0$48' ;చంద్ర $47^0$42' ; కుజ$91^0$6'; బుధ $152^0$48' ;గురు $148^0$54' ;శుక్ర $102^0$54' ;శని $224^0$42' ;రాహు $106^0$24' ;లగ్న $50^0$0' ;అయనాంశ +$50^0$40'.

| | | | |
|---|---|---|---|
| | | లగ్న చంద్ర | |
| | రాశి | | కుజ శుక్ర రాహు |
| కేతు | | | రవి గురు |
| | శని | | బుధ |

| | | | |
|---|---|---|---|
| | | కేతు | లగ్న చంద్ర |
| | నవాంశ | | కుజ |
| బుధ | | | |
| గురు | శని రాహు | శుక్ర | రవి |

జననకాల **చంద్ర** మహాదశా శేషం. సం.4–2–21.

**ప్రత్యేకమైన లక్షణములు**– శుక్రక్షేత్రమైన వృషభము లగ్నము, అందు చంద్రుని స్థితి, శని వీక్షణ పొందడం ఇవన్నీ శ్రీకృష్ణుడు జగదేకసుందరుడనే విషయాన్ని తెలియచేస్తున్నాయి. ప్రధానంగా చంద్ర, శుక్ర, శనుల సామూహిక ప్రభావం శ్రీకృష్ణునికి మనోహరమైన దైవికరూపానికి దోహదపడినట్లు చెప్పవచ్చును. పురాణేతిహాసాలలో శ్రీ కృష్ణుని సౌందర్యాన్ని వర్ణిస్తూ జగన్మోహుడని, నీలమేఘ శ్యాముడని, అరవింద దళాయతాక్షుడని, ఎర్రని బుగ్గలు, గులాబీమొగ్గవలె ముద్దులు మూటకట్టే పెదవులు కలవాడని రూపగుణశీలములను విశేషంగా వర్ణించాయి. ఈ లక్షణాలన్ని ప్రధానంగా కుజ, శని, శుక్ర, చంద్రుల లక్షణాల కలబోతగా చెప్పవచ్చును. లగ్నాధిపతి శుక్రుడు స్వనవాంశ స్థితి – భగవద్గీతలో తాను ప్రవచించిన విధంగా అన్ని ప్రాణులను సమదృష్టితో చూసినట్లు తెలుస్తోంది. యుద్ధ కారకుడైన కుజుడు విక్రమ స్థానమైన తృతీయంలో నీచభంగం చెందిన కారణంగా, ప్రత్యక్షంగా కనిపించక పోయినా మహాశౌర్యవంతుడు, అసమాన పరాక్రమవంతునిగా పురాణాలలో చెప్పడం గమనించ దగిన విషయము. కంస, శిశుపాల,పౌండ్రక వాసుదేవుని వంటి అనేక మంది

*శ్రీకృష్ణుని జననతేది విషయమై పాశ్చాత్యదేశీయుల ఊహలు వారి అడుగుజాడల్లో నడిచే చరిత్రకారులు, సాంప్రదాయ పండితులు మరియు వారిచే ప్రేరేపితులైన వారి మధ్య బేధాభిప్రాయాలు కనిపిస్తున్నాయి. వివిధ పురాణాలు,శ్రీమద్భాగవతం వంటి భారతీయేతిహాసాలలో శ్రీకృష్ణుని జనన విషయమై ఆశ్చర్యకరమైన వివరాలు తెలియచేయబడ్డాయి. పురాణేతిహాసములను పరిగణనలోకి తీసుకోకుండా శ్రీకృష్ణుడు కేవలం పురాణపాత్రగా పరిగణించి మహాభారతం జరిగి క్రీ.పూ. 1000నుండి క్రీ.పూ. 2000 సం.రాల మధ్యనే జరిగిందని ఏకపక్షంగా పాశ్చాత్యుల మాటలపై నిర్ణయించిన ఆధునిక కుహనాపండితుల పరిశోధనలను పరిగణనలోకి తీసుకోవడం లేదా వారి పరిశోధనలను నమ్మడం పూర్తిగా అసంబద్ధమైన విషయమనే చెప్పవచ్చును.

రాజులను తన పరాక్రమముచే ఓడించడం అందరికి తెలిసిందే. లగ్నము నందు ఉచ్చలో భావోద్వేగాలను సూచించే చంద్రునిస్థితి శ్రీకృష్ణునికి నిర్మలమైన మనస్సును మనోనిబ్బరాన్ని సూచిస్తోంది. జ్ఞానకారకుడైన బుధుడు ద్వితీయాధిపతిగా వాక్కారకునిగా జ్ఞానస్థానమైన పంచమంలో ఉచ్చస్థితిలో ఉండడంతో శ్రీకృష్ణుని విశేష జ్ఞానవంతునిగా, వాక్చాతుర్యం కలవానిని చేసినది. అంతేకాక బుధుని ఈ స్థితి శ్రీకృష్ణుని నాటి జ్ఞాన వయోవృద్ధులలో మేటి విజ్ఞానిని, మేధావిని, రాజనీతిజ్ఞుని, విద్యాసంస్కార యుతునిని చేసినవి. గురుని చతుర్ధస్థితి విశేషధనవంతుని, మానవతావాదిని, రవితో కలయిక దుష్టశిక్షకుని, శిష్టరక్షకుని చేసినవి.

దశమాధిపతి లగ్నమును,ఆత్మకారకుడైన రవిని, ధర్మాన్ని సూచించే గురునిని, కర్మస్థానాన్ని వీక్షించడం గమనించవచ్చును. శ్రీకృష్ణుని మూర్తీభవించిన ధర్మమూర్తిగా అందరిచే గౌరవింపబడడం జరిగింది. లగ్నాధిపతి శుక్రుడు,వ్యయాధిపతి కుజుడు రాహువుతో కలయిక శ్రీకృష్ణుని జననం చెరసాలలో అవ్వడాన్ని సూచిస్తోంది. లాభాధిపతిగా జ్యేష్ఠ సోదర సోదరీ కారకునిగా గురుడు 8 నవాంశలు పూర్తిచేసుకుని 9లో ఉండడం, రాశిలో శనివీక్షణ పొందడం కృష్ణుడు అష్టమగర్భ జనితుడవ్వడం, ముందర జన్మించిన సంతానము కంసునిచే వధించబడడాన్ని సూచిస్తోంది. మాతృ కారకుడైన చంద్రుని ఉచ్చస్థితి, పితృకారకుడైన రవి స్వక్షేత్రములో గురునితో కలసి ఉండడం శ్రీకృష్ణుని తల్లిదండ్రులు దీర్ఘాయుర్దాయులని తెలుస్తోంది.

కళత్రకారకుడైన శుక్రుడు, కళత్రస్థానాధిపతి కుజుడు,రాహువుతో కలసి ఉండడం శ్రీకృష్ణునికి బహుపత్నులుండడానికి కారణమైనట్లు చెప్పుకోవచ్చును. అయితే శుక్రుడు రాహువుకు సమీపంలో ఉండి ఇంద్రియసుఖాలకు కారకుడైన కుజునికి దూరంగా ఉండడంచే శ్రీకృష్ణుడు తన భార్యలపై మాలిన్యం లేని ప్రేమను అందించిన మహోన్నతునిగా, అదే సమయంలో ఎటువంటి భవబంధాలులేకుండా తామరాకుపై నీటిబిందువువలె ఉండే తత్త్వం ఉండడాన్ని సూచిస్తున్నాయి. ప్రకృతితో

*శ్రీమద్భాగవతం దశమస్కంధం మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణుడు, చంద్రుడు ప్రజాపతి నక్షత్రములో అనగా 'రోహిణి' నక్షత్రములో ఉండగా జన్మించినట్లు వివరంగా చెప్పబడింది. విష్ణు పురాణము 1వ ఆశ్వాసము,5వఅంశ,26వ శ్లోకమును పరిశీలిస్తే శ్రావణమాసంలో బహుళ అష్టమి నాడు జన్మించినట్లు, హరివంశము మొదటి భాగము,52వ అధ్యాయములో మరింత వివరంగా తిథి మాసము సమయాదులను అంటే శ్రావణ బహుళ అష్టమినాటి అర్ధరాత్రి సమయంలో శ్రీకృష్ణుడు అవతరించాడని ఈ విధంగా చెప్పబడింది.* **"అష్టమ్యాం శ్రావణమాసే కృష్ణపక్షే మహాతిథౌ రోహిణ్యా మార్ధరాత్రే చ సుద్యుమ్న ఉదయోన్ముఖః"**. *ఇక భాగవతం ద్వితీయస్కంధం 6వ అధ్యాయము అనుసరించి శ్రీకృష్ణుడు 125సం.రాలు జీవించినట్లు తెలుస్తోంది. ఇందే ద్వితీయస్కంధం,7వ అధ్యాయం రెండవశ్లోకంలో 28వ మహాయుగములో కృత, త్రేతాయుగములు గడచి ద్వాపరయుగంలో యదువంశంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు,ఈ అవతార సమాప్తియైన వెంటనే కలియుగం ప్రారంభమైనట్లు చెప్పబడింది. విష్ణుపురాణము(5వ అంశ 4, 20, 23అధ్యాయములు) ఇదే విషయాన్ని తెలియచేయడం జరిగింది. చారిత్రాత్మిక,సాంస్కృతిక విషయాలను తెలియచేసే శ్రీమద్భాగవతం,విష్ణుపురాణం,హరివంశము వంటి పురాణేతిహాసాలలో చెప్పబడిన విషయాలను క్రోడికరిస్తే శ్రీకృష్ణుడు కలియుగ ప్రారంభదినమైన 18-2- 3102(క్రీ.పూ)ప్రమాదినామ చైత్రశుద్ధ పాడ్యమి నాటికి 126 సంవత్సరాలకు పూర్వం శ్రీముఖనామ సంవత్సర శ్రావణ బ. అష్టమీనాటి అర్ధరాత్రి రోహిణి నక్షత్రములో అంటే క్రీ.పూ. 3228 సం.రం జూలై 19నాటి రాత్రి(తెల్లవారితే 20)జన్మించినట్లు తెలుస్తోంది.*

మమేకమైనా,వాని లక్షణాలకు అతీతునిగా కృష్ణుని చెప్పవచ్చును. సంతానస్థానంలో స్వక్షేత్రంలో ఉన్న బుధునికి అది ఉచ్చక్షేత్రమైనను రవినక్షత్రములో ఉండడం,ఇదే సమయంలో పుత్రకారకుడైన గురుడు రవితో కలయిక శ్రీకృష్ణునికి బహుసంతాన మును సూచిస్తోంది. విద్యాస్థానమైన చతుర్ధంలో గురు, రవిల కలయిక శ్రీకృష్ణుని చతుష్షష్ఠి కళావిశారదునిగా, అదేసమయంలో శిక్ష, కల్ప, వేద వేదాంగాలలో, మీమాంశ, రాజకీయ శాస్త్రములలో నైపుణ్యాన్ని సూచిస్తున్నాయి.

**ముఖ్యమైన ఘట్టములు**.– తృతీయాధిపతిగా చంద్రుని ఉచ్చస్థితి, సప్తమాధి పతి కుజుని తృతీయస్థితి మారకత్వాన్ని సూచించడం–ఈ కారణంగా చంద్ర, కుజ దశలలో అంటే 11సం.వయస్సు వరకు శ్రీకృష్ణునికి బాలారిష్టాలు ఉండడం – కంసునిచే నియోగింపబడిన రాక్షసుల కారణంగా అనేకసార్లు మృత్యు ముఖం వరకు వెళ్ళినట్లు తెలుస్తోంది. కుజదశాంతంలో తన మేనమామ కంసుని వధించడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లు, సప్తమాధిపతి కుజుడు షష్ఠాధిపతి శుక్రునితో ఉపచయ స్థానమైన తృతీయంలో కలవడం కారణంగా మారకదశలో ప్రబలశత్రువును సంహరించ డం జరిగింది.

తదనంతరకాలంలో శత్రురాజుల చెరనుండి శిష్టులను రక్షించడం, కౌరవ పాండవుల మధ్య యుద్ధాన్ని నివారించడానికి చేసిన ప్రయత్నం జ్యోతిష్యవిద్యార్థులు భగవంతుని జాతకములో ఏయోగముల కారణములచే కలిగినదనే విషయాన్ని గమనించవచ్చును. శ్రీకృష్ణుని జీవితంలో ముఖ్యఘట్టం మహాభారతయుద్ధం. ఇది క్రీ.పూ. 3138లో భాగ్యస్థానంలో శని క్షేత్రంలో ఉన్న కేతు మహాదశలో జరిగింది. శని దిగ్బలయుక్తుడై సప్తమస్థానములో ఉండడం కారణంగా ఈ యుద్ధంలో శ్రీకృష్ణుని పాత్ర అందరికి తెలిసినదే. అర్జునునికి రథసారధిగా మిగిలినచోట్ల నిమిత్తమాత్రునిగా ఉండడం, అర్జునుని ద్వారా మానవజాతికి మహోత్కృష్టమైన భగవద్గీతను ఉపదేశించ డం, కర్మచేయడం వరకేకాని దాని ఫలితాలను ఆశించరాదని, ధర్మరక్షణ కోసం ఏంచేసినా తప్పుకాదని భోదించడం జరిగింది.

---

*ప్రొ.బి.సూర్యనారాయణరావుగారిచే వ్రాయబడ్డ 'రాయల్ హొరోస్కోప్స్' అనే గ్రంథంలో భాగవతాది గ్రంథములలోను నిశితంగా పరిశీలించి శ్రీకృష్ణుడు ద్వాపరయుగంలో 8,63,874సం.రాల 4మాసముల 22రోజులు గడచిన పిమ్మట శ్రీముఖ నామసంవత్సర శ్రావణ బ.అష్టమీ నాటి రాత్రి రోహిణి నక్షత్రంలో జన్మించినట్లు తెలియచేసారు. ఈ విషయంలో ప్రొ.రావుగారి పరిశీలన ఖచ్చితమైనదని చెప్పవచ్చును. వీరు గణించిన జన్మకుండలిలో శని కుంభము,గురుబుధులు కన్యలోను, రవిశుక్రులు సింహంలోను, చంద్రుడు లగ్నములోను అంటే వృషభములోను,కుజుడు వృశ్చికంలోను,రాహువు తులలోను ఉన్నట్లు చూపించారు. క్రీ.పూ.4000 నుండి క్రీ.పూ.2000 సం.రాల మధ్యలో అంటి ఈ రెండువేల సం.రాల మధ్యకాలంలో జన్మించిన ప్రముఖుల జాతకములను ఎంతో వ్యయప్రయాసలకోర్చి తయారుచేసిన నా మిత్రులు మిస్టర్ కైరల్ ఫాగన్‌గారి రికార్డులను అనుసరించి పరిశీలిస్తే కలియుగాది తేదీలను నిర్ణయిస్తూ వారు రవి,గురు శనులు వరుసగా సింహ,కన్య,కుంభరాశులలో ఉండే సమయం క్రీ.పూ. 3251లో మాత్రమే సంభవించే అవకాశం ఉందని దీనికి అనుగుణంగా శ్రీకృష్ణుని జననము 4 జూలై 3251అని, అవతార పరిసమాప్తి క్రీ.పూ.3125 సం.రం ఫిబ్రవరి నెలలో అయినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో నాకు ఎంతో విలువైన సహాయసహకారములు అందించిన వీరికి నేను ఎంతో ఋణపడి ఉన్నాను. ఇది కలియుగ ప్రారంభతేదికి ఖచ్చితంగా 23సం.రాలు వెనుక అవుతోంది.*

మోక్షకారకునిగా కేతువు యుద్ధకారకుడైన కుజునిచే చూడబడడం. భాగ్యాధిపతి శని సప్తమంలో దిగ్బలము కలిగి ఉన్నట్లు గమనించాం. కేతుదశాంతంలో మహాభారతయుద్ధ ప్రారంభంలో భీతి చెందిన అర్జునునికి మనో నిబ్బరము కలిగించి కర్తవ్యోన్ముఖుని చేయడం, తనదైన క్షాత్రధర్మాన్ని అనుసరించమని చెప్పడం జరిగింది. మిగిలిన శుక్ర, రవి, చంద్ర మహాదశలలో ప్రశాంతమైన సంతోషకరమైన జీవితం గడిపినట్లు తెలుస్తోంది. చివరలో వచ్చిన కుజ మహాదశలో యదువంశ నాశనము, శ్రీకృష్ణుని అవతారసమాప్తిజరిగినవి. కుజుడు సప్తమాధిపతిగా మారకునిగా తృతీయంలో ఆయుర్దాయస్థానములో రాహువుతోయుతి, నవాంశలో కుజుడు ద్వితీయంలో మారకస్థానస్థితి ఏర్పడింది. కుజుని కారకత్వ లక్షణాలను అనుసరించి శ్రీకృష్ణుడు శరాఘాతం కారణంగా నిర్యాణం చెందడం జరిగింది. శ్రీకృష్ణుడు అరణ్యంలో అశ్వత్థవృక్షం క్రింద ఆసీనుడై ఉండగా, జరుడనే వేటగాడు కృష్ణుని కాలివేలు లేడి కన్నుగా భావించి బాణముతో కొట్టగా భగవానుడు శతకోటి సూర్యులకాంతితో ప్రకాశిస్తూ వైకుంఠానికి చేరినట్లు శ్రీమద్భాగవతమునందు చెప్పబడింది.

**గమనించదగిన విశేషాలు**–వ్యక్తిగా, సర్వతోముఖమైన సమగ్రమూర్తిగా శ్రీకృష్ణ భగవానునితో పోల్చదగినవారుంటారని ఊహించడానికే అసాధ్యంగా కనిపిస్తుంది. అవతారపురుషునిగా గొప్పరాజనీతిజ్ఞునిగా,ఆధ్యాత్మికవేత్తగా,నిర్మల మూర్తిగా, వేదవేదాంగవేత్తగా, తత్వవేత్తగా, దార్శకునిగా, యోగీశ్వరునిగా, భగవద్గీతా కారకునిగా, దుష్టశిక్షకునిగా, శిష్టరక్షకునిగా, మూర్తీభవించిన ధర్మమూర్తిగా మనకు కనిపిస్తాడు. ఈ జాతకంలో ముఖ్యంగా పరిశీలించవలసిన అంశాలు మూడు. అవి లగ్న, రవి, చంద్రులు బలము కలిగి ఉండడం. ఆత్మకారకునిగా రవి, జ్ఞానకార కునిగా గురుడు కర్మస్థానమైన దశమాన్ని వీక్షించడం ఇవన్ని కృష్ణుని అత్యంత ప్రతిభావంతుడైన రాజనీతిజ్ఞునిగా చేసినవి. యోగకారకుడై వర్గోత్తమస్థితిలో ఉన్న శని దిగ్బలుడై రవి, గురులను వీక్షించడం ఇవన్ని బలమైన వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నాయి. అయుష్కారకునిగా శనిబలమైన సప్తమ కేంద్రములో ఉండడంచే 125 సం.రాల దీర్ఘాయుర్దాయము ఏర్పడింది. పంచమ కోణములో ద్వితీయాధి పతిగా బుధుని ఉచ్చస్థితి అత్యున్నతమైన మేధస్సుకు కారణమైనట్లు చెప్పవచ్చును. అది విధముగా శుక్రుడు రెండు పాపగ్రహములతోకలసి ఉండడం, దీనితో పాటు గురుడు కేంద్రములో రవితో కలసి ఉండడం

---

*ఇది పురాణాలలో చెప్పబడిన కృష్ణ నిర్యాణానంతరం కలియుగం ప్రవేశించిందనే తేదికి సరిపోవడం లేదనే చెప్పవచ్చును. 4-7-321నాటి గ్రహస్థితులు ప్రొ. రావుగారు చెప్పినట్లే ఉన్నా బుధుడు సింహంలోను, కుజుడు మేషంలోను ఉన్నట్లు తెలుస్తోంది. కృష్ణనిర్యాణానంతరం కొద్దికాలానికే కలియుగం అనే ప్రొ. రావుగారి మాట. కొద్దిరోజులా నెలలా,సంవత్సరములా అనే విషయము సందేహానికి దారి తీస్తోంది. మత్స్యపురాణము (అధ్యాయము 271,శ్లో 51-52) లో శ్రీకృష్ణుని అవతార సమాప్తి అయిన దినమునే కలియుగం ప్రవేశించిందని చెప్పబడింది.* ***(యస్మిన్ కృష్ణదివం యాతః తదాఽ హాని ప్రతిపన్నమ్, కలియుగమ్ తత్సమయే శృణు..)*** *అధీకృతమైన ఈ వివరాలను అనుసరించి కృష్ణుని నిర్యాణము కలియుగ ప్రారంభ సం.రమైన క్రీ.పూ.3102కు 126 సంవత్సరాల పూర్వము కృష్ణుడు జన్మించినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ప్రొ. రావుగారు తాము తయారుచేసుకున్న వివరాలను తిరిగి పరిశీలించకపోవడమో లేదా గ్రహస్థితులను నిర్ణయించడంలో తేడాలుండవచ్చునో ఊహించవచ్చును.*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Visista+Jatakamulu**

* * *